మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 29-08-2025 | సంపుటి : 14 | సంచిక :83 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Friday | 29-08-2025 | Volume :14 | Issue:83 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## భారీ వర్షాలపై సీఎం రేవంత్

# అత్యవసర సమావేశం



**హైదరాబాద్ :** మెదక్: వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెటస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన వర్షాలు- వరదలు సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని హామీనిచ్చారు. ఇక, ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆందుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం నేడు పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.

## తెలంగాణ బీఎస్పీ చీఫ్‌గా

# ఇబ్రాం శేఖర్



హైదరాబాద్,ఆగస్టు 28 తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీకి నూతన రథసారధి వచ్చారు. పార్టీ జనరల్ సెక్రెటరీతో పాటు బడంగ్‌పేట మున్సిపాలిటీకి డిప్యూటీ మేయర్‌గా పని చేసిన ఇబ్రాం శేఖర్‌ను అధ్యక్షుడిగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నియమించారు. బుధవారం లక్నోలో జరిగిన సమావేశంలో ఈ ప్రకటనను అధికారికంగా వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర అధ్యక్ష పదవికి మంద ప్రభాకర్ రాజీనామా చేశారు. దీంతో నూతన అధ్యక్షుడు ఎంపిక అనివార్యం అయింది. దీంతో అధ్యక్ష పదవికి నామినేషన్లు తీసుకున్నారు. సుమారు ఎనిమిది మంది అధ్యక్ష పదవికి పోటీపడగా.. ఎప్పటి నుంచో అధ్యక్ష రేసులో ముందు వరుసలో ఉన్న ఇబ్రాం శేఖర్‌కే అవకాశం దక్కింది.

**2013లో బీఎస్పీలోకి ఎంట్రీ**

గతంలో ఎమ్మార్పీఎస్‌లో పనిచేసిన ఇబ్రాం శేఖర్.. 2013లో బీఎస్పీ ఫౌండర్ కాన్షీరాం ఆశయాలతో బీఎస్పీలో చేరారు. ఇక అప్పటి నుంచి పార్టీలో వివిధ పదవుల్లో కొనసాగుతూ వచ్చారు. రెండు సార్లు జనరల్ సెక్రెటరీగా, ఒకసారి స్టేట్ సెంట్రల్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బీఎస్పీ నుంచి పలుమార్లు ఎన్నికల్లో గెలిచిన ఏకైక నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. డిప్యూటీ మేయర్‌గా గెలవడం శేఖర్ రాజకీయ చతురత 2006లో హైదరాబాద్ పరిధిలో ఉన్న బాలాపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్‌గా గెలిచిన ఇబ్రాం శేఖర్.. అనంతరం ఆ ప్రాంతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీలో విలీనం అయ్యాక 2013లో బాలాపూర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచారు. ఇక 2020లో బడంగ్‌పేట్ మున్సిపాలిటీగా అవతరించడంతో మరోసారి కార్పొరేటర్‌గా గెలిచి డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. బీఎస్పీ నుంచి ఒక్కడే గెలిచినప్పటికీ.. తన రాజకీయ చాకచక్యంతో డిప్యూటీ మేయర్ పదవిని దక్కించుకుని ఐదేళ్ల కొనసాగారు.

2 లో

## రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలి




హైదరాబాద్, ఆగస్టు28 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. భారత హోం మంత్రిత్వ శాఖ వర్షాలపై మానిటరింగ్ చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అన్ని జిల్లాల వారీగా అందుబాటులో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాను ఎప్పటికప్పుడు కేంద్రానికి అన్ని విషయాలు చెబుతున్నానని

2 లో

# కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన..


## త్వరలోనే తొలి మేడ్-ఇన్-ఇండియా చిప్ విడుదల..

**హైదరాబాద్ :** సెమీ పైలట్ లైన్ నుంచి తొలి మేడ్-ఇన్-ఇండియా చిప్ త్వరలో విడుదల కానుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం తెలిపారు. గుజరాత్‌లోని సనంద్‌లో %జ+% సెమీకి సంబంధించిన %ూూూ% లేదా అవుట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం సందర్భంగా వైష్ణవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర %-% రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో, రెనెసాస్ %-% స్టార్స్ మైక్రోఎలక్ట్రానిక్స్ సహకారంతో, %జ+% సెమీ గుజరాత్‌లోని సనంద్‌లో రెండు అత్యాధునిక సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ఐదు సంవత్సరాలలో దాదాపు రూ.7,600 కోట్లను పెట్టుబడి పెడుతోంది. అమెరికా సెమీకండక్టర్ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీ స్థానిక విభాగం సనంద్‌లో ఏర్పాటు చేసిన సెమీకండక్టర్ సౌకర్యంలో కూడా గణనీయమైన పురోగతి ఉందని మంత్రి తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలి చిప్‌ను దేశానికి అంకితం చేస్తారని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ చిప్‌ల డిజైన్, తయారు చేయడమనేది.. ఎన్నో ఏళ్ల నాటి కల అని.. అది ఇప్పుడు నేరవేరబోతుందని తెలిపారు. ఈ డ్రీమ్ ను ప్రధాని మోదీ నేరవేర్చబోతున్నారని.. ఆయన విజన్ విద్యా రంగాన్ని బలోపేతం చేయడమేనని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.మురుగప్ప గ్రూప్‌లో భాగమైన %జ+% పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన %జ+% సెమి ప్రారంభోత్సవం సందర్భంగా.. సనంద్ సౌకర్యం భారతదేశపు మొట్టమొదటి పూర్తి-సేవ %ూూూ% ప్రొవైడర్ అని.. సాంప్రదాయ, అధునాతన ప్యాకేజింగ్ టెక్నాలజీలకు ఉద్దేశించిన పరిష్కారాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.



# తుది దశకు బీసీ రిజర్వేషన్ల బిల్లు..

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన బీసీ బిల్లు అంశం తుది దశకు చేరుకుందని అనిపిస్తుంది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ.. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అయితే ఈ బిల్లుకు కేంద్రం అవెూదం తెలపకపోవడంతో తీవ్ర దుమారం లేచింది. దీంతో..సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తమ పార్టీ ఎంపీలతో పాటూ, ఇండియా కూటమి ఎంపీల మద్దతు కూడగట్టారు. అంతేకాదు ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. అయితే ధర్నా ముగిసాక రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతి పత్రం ఇవ్వాలనుకున్నారు. కానీ రాష్ట్రపతి అపాయంట్మెంట్ ఇవ్వలేదు.. దాంతో మోడీ సర్కార్ బీసి రిజర్వేషన్లు అమలుకు అడ్డం పడుతుందని ఆరోపించారు. ఇక ఢిల్లీ వదిలి రాష్ట్రంలోనే ఏం చెయ్యాలనే దానిపై డిసైడ్ చేస్తామని గతంలో సీఎం రేవంత్ స్పష్టం చేశారు.రిజర్వేషన్ల కోసం కేంద్రంపై చేసిన ఒత్తడితో ఎటువంటి ఫలితం రాకపోవడంతో ఇక ఏం చెయ్యాలనే దానిపై తెలంగాణ సర్కార్ కసరత్తు చేసింది. రిజర్వేషన్ల విషయంలో పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా నిర్ణయాలు తీసుకునే అంశంపై చర్చించినట్లు సమాచారం. ఈ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు రిజర్వేషన్ల పెంపు కోసం పలు ప్రయత్నాలు కూడా చేసినట్లు చెబుతున్నారు. తెలంగాణ షెడ్యూల్డు కులాల బిల్లు (ఎస్సీ వర్గీకరణ)-



2025, తెలంగాణ ధార్మిక- హిందూ మత సంస్థల- ధర్మాదాయములు-2025 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఈ నేపథ్యంలో మంత్రుల సబ్ కమిటీతో పాటు న్యాయ సంప్రదింపుల కమిటీతో విస్తృత చర్చలు జరిపినట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వారు ఇచ్చిన ఆప్షన్లపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. చర్చల

2 లో

# ఓట్లు కాదు...

## ప్రజల పాట్లు చూడండి



2 లో

# తెలంగాణ బీఎస్పీ చీఫ్‌గా ఇబ్రాం శేఖర్

బహుజనులకు రాజ్యాధికారమే నా సంకల్పం: ఇబ్రాం శేఖర్
తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ప్రజలు అన్నిరంగాల్లో రాణించాలంటే రాజకీయంగా పురోగతి సాధించాలని బీఎస్పీ నూతన అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ వ్యాఖ్యానించారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కినపుడే ఆర్థిక, రాజకీయ, సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. ఆధిపత్య అగ్రవర్ణాలు, రాజకీయ పార్టీలకు ఓట్లు వేసినంత కాలం బహుజనుల బతుకులు బాగుపడవని చెప్పుకొచ్చారు. భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బీఎస్పీనేనని వెల్లడించారు. ఓటు ఒక పోరాట సాధనమని, దాన్ని అమ్ముకోవడం తమను తాము అమ్ముకోవడమేనని చెప్పుకొచ్చారు. బహుజనుల ఓటును పదునైన ఆయుధంగా వాడి అధికారంలోకి రావాలన్నది బీఎస్పీ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి మాయావతి మార్గనిర్దేశకత్వం చాలా అవసరమని పేర్కొన్నారు ఇబ్రాం శేఖర్.
అందరికీ సామాజిక న్యాయం..
'సామాజిక న్యాయం అందరికీ అందాలంటే అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలి. బహుజన సమాజ నిర్మాణమే కర్తవ్యంగా పనిచేస్తున్న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ప్రధాని అయితే, బలహీన, పీడిత వర్గాలకు రాజ్యాధికారం లభిస్తుంది. నా శక్తి, సామర్థ్యాలపై నమ్మకంతో మాయావతి, బీఎస్పీ ముఖ్య జాతీయ కన్వీనర్ ఆకాష్ ఆనంద్, బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ రాజారం నాకు అత్యంత కీలకమైన అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను' అని పేర్కొన్నారు. పార్టీలోని సీనియర్లు, మేధావులు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని, వారందరి సూచనలతో బీఎస్పీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి బలోపేతానికి కృషి చేస్తానని ఇబ్రాం శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలి

వెల్లడించారు కిషన్‌రెడ్డి. ఉత్తర తెలంగాణలోని చాలా జిల్లాల్లో జాతీయ రహదారులు దెబ్బతిన్నాయని కిషన్‌రెడ్డి వివరించారు. పలుచోట్ల రైల్వేలైన్లు దెబ్బతిన్నాయని.. వీటిని రెగ్యూలర్‌గా మరమ్మతులు చేసేలా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మరో రెండు రోజులు భారీగా వర్షాలు పడే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అస్థవ్యస్తంగా ఉందని తెలిపారు. వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో నిధులు లేకపోవడంతో చిన్న చిన్న పనులు కూడా సకాలంలో జరగడం లేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# తుది దశకు బీసీ రిజర్వేషన్ల బిల్లు..

అనంతరం తెలంగాణ సర్కార్ ముందు... కమిటీలు మూడు ఆప్షన్లను ఉంచింది.స్థానిక సంస్థ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరిగిందని చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

# ఓట్లు కాదు ప్రజల పాట్లు చూడండి

హైదరాబాద్, ఆగస్టు 27: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరుస విమర్శలు చేశారు. 'ఓట్లు కాదు.. ప్రజల పాట్లు చూడండి' అంటూ.. రేవంత్ రెడ్డి బిహార్ ఎన్నికల ప్రచారంపై కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులపై ఆయన తన సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ 'ఎక్స్' లో కాంగ్రెస్ ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించారు.
భారీ వర్షాలతో తెలంగాణ నీట మునుగుతున్నది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రజలు సాయం కోసం అర్థిస్తున్నారు. సీఎం మాత్రం తీరిగ్గా బిహార్లో ఎన్నికల యాత్ర చేస్తున్నారు. ఎప్పుడొస్తాయో తెలియని బిహార్ ఎన్నికల కోసం రాష్ట్రానికి సంబంధమే లేని ఎన్నికల కోసం తెలంగాణ సీఎం, మంత్రి వర్గం కాంగ్రెస్ అధిష్ఠానం ముందు మోకరిల్లింది. అధిష్ఠానం ఆశీస్సులతో పదవులు కాపాడుకుని ఖజానా కొల్లగొట్టే ధ్యాస తప్పితే ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదు' అంటూ కేటీఆర్ విమర్శలు కురిపించారు.వరదలతో ప్రజలు, యూరియా దొరక్క రైతులు, ఉద్యోగ నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు, ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. చాలా చోట్ల వరద నీటిలో మునిగి ప్రజలు హెలికాప్టర్ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో ప్రైవేట్ జెట్లలో ఊరేగుతున్న కాంగ్రెస్ సీఎం, మంత్రులకు ఓలా, ఊబర్, ర్యాపిడో క్యాబ్ ల కన్నా అధ్వాన్నంగా 100 కిలోమీటర్ల లోపు ప్రభుత్వ కార్యక్రమాలకు హెలికాప్టర్ ను వినియోగిస్తున్న ఈ నేతలకు ఇప్పుడైనా హెలికాప్టర్ పంపి ప్రజల ప్రాణాలు రక్షించే తీరిక ఉందో, లేదో ?' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.
'కాంగ్రెస్ నేతలారా ఓట్లు కాదు, ప్రజల పాట్లు చూడండి. ఎన్నికలు కాదు, ఎరువుల కోసం రైతుల వెతలు చూడండి. వరదల్లో చిక్కుకుపోయిన ప్రజలను రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి' అంటూ బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ తెలిపారు.

# ముసాయిదా ఓటరు జాబిత విడుదల




**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 28)** నాగారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసినట్లు స్థానిక ఎంపీడీవో కె.మారయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితాను విడుదల చేసి మాట్లాడారు. గ్రామ పంచాయతీ వార్డులు, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైన తప్పులు,అభ్యంతరాలు ఉంటే ఈనెల 28వ తేది నుంచి 30వ తేదిలోపు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, జీపీ సిబ్బంది మల్లయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో కొలువైన గణనాథులు





**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల పట్టణ కేంద్రంలో వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, బుధవారం ఉదయమే ప్రజలు వినాయక విగ్రహాలతో తమఇళ్ల లోపూజలు చేసి ఇంటి ముందు ముగ్గులు వేసి ఉండ్రాళ్ళు పెట్టి గణనాధుని ప్రత్యేక పూజలునిర్వహించారు అలాగే తిరుమలగిరి మున్సిపల్ తో పాటు మండలంలోని గ్రామాల్లో వార్డులలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టించారు భారీగా విగ్రహాలను కొనుగోలు చేసి ఆయా గ్రామాలకు తరలించారు గ్రామాల్లోని మండపాల వద్ద నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ లో వినాయక చవితి సందర్భంగా 12వ వార్డు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మండపం సభ్యులు, కొత్తగట్టు రాజు,కడారి సంతోష్, ఆకుల లింగేందర్ గౌడ్, రెడ్డి,గిలకత్తుల సంపత్ ఎలగందుల పరశురాములు, గిలకత్తుల నరేష్ , పులిమామిడి దేవేందర్ పులిమామిడి నాగరాజు పులిమామిడి.నరేష్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వరదనీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ నారాయణ కాలేజీ నుండి దీప్తి శ్రీనగర్ కాలనీ వరకు రూ.43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన నూతన వరద నీటి కాలువ హౌనిర్మాణ పనులను మియాపూర్ డివిజన్ హౌకార్పొరేటర్ హౌఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి లు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కృషి నగర్ నారాయణ కాలేజ్ నుండి దీప్తి శ్రీనగర్ కాలనీ వరకు వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతేకాకుండా హౌమియాపూర్, చందానగర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులకు, ప్రయాణికులకు, వాహనదారులకు ఈ కాలువ నిర్మాణం లబ్ధి చేకూర్చుతుందని పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం గౌరవ పిఏసి చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీ గారి సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ శ్రీకాంత్ హౌస్పష్టం చేశారు.

# గణేష్ నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి : జోనల్ కమిషనర్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేశ్ నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను సమన్వయంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన శేరిలింగంపల్లి జోన్‌లోని పలు ప్రాంతాలను సందర్శించి, పారిశుద్ధ్య పరిస్థితులు, రోడ్ల స్థితిగతులు, చెరువుల పరిస్థితిని పరిశీలించి పలు సూచనలు చేశారు. హౌసెప్టెంబర్ 7 వరకు జరిగే హౌగణేష్ ఉత్సవాలు ఆహ్లాదకరంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరగాలని సంబంధిత విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.దుర్గం చెరువు, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, సాకి చెరువు, గంగారం చెరువులను పరిశీలించిన జోనల్ కమిషనర్, సాకి చెరువు వద్ద బేబీ పాండ్‌ను గణేశ్ నిమజ్జనానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. గంగారం చెరువు పరిసరాల్లో డెంగ్యూ కేసులు గుర్తించిన నేపథ్యంలో ఎంటమాలజీ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని, నివేదికలు ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాలకు పంపాలని సూచించారు.అదే విధంగా గంగారం చెరువులోని వాటర్ హై సిల్టింగ్ తొలగింపును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, చెరువులో నుంచి తీసిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.నిమజ్జన రోడ్ల మరమ్మతులు, ర్యాలీ రూట్ల భద్రత రెండూ సమాంతరంగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. నిమజ్జనాలు జరిగే చోట హౌపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.హౌఈ కార్యక్రమంలో హౌశానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్, తదితర విభాగాల అధికారులు హౌపాల్గొన్నారు.

# నాలుగు లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి(ఎల్ ఓ సి) అందజేత

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన రాసమల్ల అనసూయ(69) %ు/శీ% రాసమల్ల కొమ్మలు, అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారికి (స్టంట్ మరియు ఐ వి ఎల్ బెలూన్) సర్జరీ చేయాలని సూచించడం తో వారి కుమారుడు రాజేందర్ కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిది కి దరఖాస్తు చేయించడం జరిగింది. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ ఓ సి ద్వారా 4లక్షల రూపాయలు మంజూర్ చేయించడం జరిగింది.
ఆ లెటర్ ని కూకట్ పల్లి హేమ దుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడికి అందజేయడం జరిగింది..
ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వర రావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య ,కొప్పిశెట్టి దినేష్ , సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్, తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వారి కుమారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి

**ధర్మసాగర్ ,నమస్తే హైదరాబాద్ ( ఆగస్టు 28 ):** ధర్మసాగర్ గ్రామ ప్రజలకు గ్రామ సెక్రెటరీ ప్రవీణ్ తెలియజేయునది ఏమనగా రానున్న 48గంటలు భారీ వర్షాలు ఉన్నందున గ్రామ ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అత్యవసరం అయితేనే బయటకు రావాలని ఇనుప స్థంబాలను తాకవద్దని వర్షానికి ఇండ్లు కూలిపోయిన, పశువులు చనిపోయిన ధర్మసాగర్ గ్రామపంచాయతీ కి తెలియజేయాలని కోరారు.



# పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ పోరాటం



**నమస్తే హైదరాబాద్,ధర్మసాగర్ (ఆగస్టు 28)**పెన్షన్ దారులకు, దివ్యాంగులకు,పెన్షన్ పెంచాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈరోజు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి, మరియు ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మండల ఇంచార్జి, ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ లో జరిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,దివ్యాంగుల,సన్నాక సదస్సు కు ధర్మసాగర్ మండలం నుండి వెళ్లి ఆ యొక్క సన్నాహక సదస్సు ను విజయవంతం చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అవినాష్ మాదిగ మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగినది.

# నిథమ్ ను అగ్రగామి సంస్థగా నిలపాలి..

## నిథమ్ లో జాతీయ క్రీడా వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి..




**నమస్తే హైదరాబాద్ శేరిలింగంపల్లి :** పర్యాటక%-%అతిథ్య రంగంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నిథమ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) లో జాతీయ క్రీడా వారోత్సవాలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఆగస్టు 28 నుండి 31 వరకు జరిగే ఈ వారోత్సవాల్లో ఆరోగ్యం, శ్రేయస్సు, సంస్థాభివృద్ధి అంశాలపై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని సమూహ యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ శిబిరాన్ని నిథమ్ యోగా శిక్షకురాలు స్మృతి పాండే నిర్వహించారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు నిథమ్ విద్యార్థులు, అధ్యాపకులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. నిథమ్ ను అగ్రగామి సంస్థగా నిలిపేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ విద్యార్థులు, పర్యాటకులను ఆకర్షించేలా నిథమ్ ను తీర్చిదిద్దాలని చెప్పారు. కొత్త విద్యా కార్యక్రమాలు, స్వల్పకాలిక, నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెట్టాలని, విద్యా%-%శిక్షణా పరిధిని విస్తరించాలని, ఉద్యోగ, పారిశ్రామికావకాశాలను విస్తరించాలని దిశానిర్దేశం చేశారు. క్యాంపస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వం తరపున నిథమ్ కు సంపూర్ణ సహకారం అందిస్తామని, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ తో చర్చించి నిథమ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని డైరెక్టర్ కు సూచించారు. నిథమ్ ను జాతీయ స్థాయి ప్రీమియర్ ట్రైనింగ్, రీసెర్చ్, కన్సల్టెన్సీ సంస్థగా తీర్చిదిద్దడంలో డైరెక్టర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు చేస్తున్న కృషిని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్యాటక, ఆతిధ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రముఖ పర్యాటక కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించిందన్నారు. అలాగే, రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యం కలిగిన పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి, వాటికి ప్రపంచ స్థాయిలో బ్రాండింగ్, ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. పర్యాటక కేంద్రాలకు కనెక్టివిటీ పెంచి, పర్యాటక వసతి, సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యాటక, ఆతిధ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని, ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ, శ్రీకారా హాస్పిటల్స్ సీనియర్ డాక్టరు. పి.ఎల్.ఎన్. పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు



**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 28)** నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ లో 6,7,8,9 మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ,సీఈసీ లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బలుగూరి చంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం, తుంగతుర్తి మండల పరిసర ప్రాంతాలలో గల అర్హులైన విద్యార్థులు ఈనెల 31 లోపు స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వివరాల కొరకు విద్యార్థులు నేరుగా పాఠశాల కార్యాలయంలో సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

# జాతీయ రహదారిపై గుంతలను పూడుస్తున్న సయ్యద్ రజాలి





**కాజిపేట్ ఆగస్టు 27 నమస్తే హైదరాబాద్ :**హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 47, 62 ,63 డివిజన్లో కాజీపేట పట్టణంలో ఉన్న జాతీయ రహదారిపై ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జాతీయ రహదారులపై గుంతలు ఏర్పడి రాత్రి సమయంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారి ఎన్నో ఆక్సిడెంట్లు జరిగిన కారణంగా స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ సయ్యద్ రజాలి స్థానిక కాజిపేట్ ఎస్ హెచ్ ఓ సుధాకర్ రెడ్డి మరియు ఎస్సై శివ సహాయ సహకారాలతో డీజిల్ కాలనీ బాపూజీ నగర్ రోమన్ క్యాథలిక్ చర్చ్ కాజీపేట చౌరస్తా ఫాతిమా నగర్ జంక్షన్ ల వద్ద గుంతలు పూడ్చేశారు ఇంత మంచి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన కాజిపేట్ ఎస్ హెచ్ ఓ సుధాకర్ రెడ్డి ట్రాఫిక్ సిఐ ట్రాఫిక్ ఎస్ఐలు ట్రాఫిక్ సిబ్బంది అందరికీ పేరుపేరునా 63వ డివిజన్ కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు క్రాంతి భరత్ రాజ్ 63వ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ బిలాల్ మహమ్మద్ సిరాజ్ డాక్టర్ ప్రభాకర్ సందేల వినోద్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ తదితరులు పాల్గొన్నారు

# ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో వాసవి పెట్లేజర్ షాప్ ను విజిలెన్స్ సిఐ మాచెర్ల దశరథ వారి టీం మెంబెర్స్ ఎరువులు షాపును తనిఖీ చేశారు వారితో పాటు మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు తనిఖీ చేసినప్పుడు ఈపాస్ లో యురియా స్టాకు ఫిసికల్గా ఉన్నటువంటి యూరియా స్టాక్ కు కు 13 బస్తాల వ్యత్యాసము గమనించటం జరిగినది దీని గురించి వివరణ అడగగా రైతులు బిల్లు చేర్చుకున్నారు గాని ఇంకా తీసుకోలేదని షాప్ యజమాని చెప్పడం జరిగింది దీనికి సంబంధించి షాపులో రికార్డులన్నీ తనిఖీ చేయడం జరిగినది తనిఖీ చేసిన తర్వాత వారికి స్టాప్ సేల్స్ నోటీసు జారీ చేయడం జరిగినది తదుపరి చర్యలకు పై అధికారులకు నివేదిక సమర్పించడం జరిగినది.

# హబ్సిగూడ ఐఐసిటి వద్ద బాటిల్ నెక్ రోడ్డు ను వెడల్పు చేయండి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 28 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం ప్రధాన రహదారి హబ్సిగూడ చౌరస్తా నుండి నాచారం వెళ్లే దారిలో ఎడమవైపు ఐ ఐ సి టి ఇన్స్టిట్యూట్, కుడివైపు ఐ సి టి క్వార్టర్స్ ఉన్నాయి. ఈ రెండింటి మధ్యలో ఉన్న ఈ రహదారి చాలా చిన్న రోడ్డు కేవలం రెండు వైపులా కలిసి 50 అడుగుల రోడ్డు మాత్రమే ఉన్నది. పెరిగిన జనాభా వల్ల నాచారం నుండి ఎవరైనా హబ్సిగూడ వరకు వచ్చేవారికి లేదా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే వారికి ఈ ఐ ఐ సి టి వద్ద బాటల్ నెక్ అవటం వలన నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మా రెడ్డి ఐ ఐ సి టి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి రోడ్డు వెడల్పుకు సహకరించాలని కోరడం జరిగింది.దానికి ఐఐటి డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే కి సమాధానం ఇస్తూ లెటర్ రాయడం జరిగింది. అందులో జిహెచ్ఎంసి అధికారుల ద్వారా రోడ్డు వెడల్పు కొరకు లెటర్ ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఇదే విషయమై జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని ఎమ్మెల్యే కలిసి ఐఐసిటి వద్ద రోడ్డు వెడల్పు కొరకు కావలసిన కార్యాచరణ రూపొందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.



# యువకుడు మిస్సింగ్



**ఘట్కేసర్ ఆగస్టు 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మర్రిపెల్లిగుడలో యువకుడు మిస్సింగ్ ఫిర్యాదు ఘట్కేసర్ పోలీస్టేషన్లో నమోదు చేయడమైనది. వివరాల్లోకెళ్తే బిట్కూరి రమ్య (24) వైఫ్ ఆఫ్ శివ. శివ (31) సన్నాఫ్ శ్రీనివాస్, వారికి ఒక బాబు పాప కలరు. 25 ఆగస్టు రోజున రాత్రి ఆమె వాళ్ళ పిల్లలతో అమ్మమ్మ ఇంటికి పండగకి వెళ్లి, 26 ఆగస్టు మధ్యాహ్నం రెండు గంటలకు తన భర్తకు ఫోన్ చేయగా స్విచాఫ్ రావడంతో, వాళ్ళ అన్నకు ఫోన్ చేసి ఇంట్లో ఉన్నాడని చూడమని అడగ్గా ఉదయం 11:30 నిమిషాలకు ఉద్యోగం కోసం వెతుక్కుంటూ వెళ్లాడని చెప్పారు.. ఆరోజు రాత్రికి అయినా తన భర్త ఇంటికి రాకపోవడంతో బంధువుల ఫోన్ చేసి భర్త ఆచూకీ అడగగా ఎటువంటి సమాచారం తెలియకపోవడంతో, చుట్టుపక్కల వారితో సంప్రదించగా ఎటువంటి సమాచారం అందకపోవడంతో భర్త తప్పిపోయాడని ఘట్కేసర్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. భర్త వెళ్ళేటప్పుడు తెలుపు రంగు చొక్కా, నీలం రంగు పాయింటు, పొడుగు ఆరు ఫీట్లు, రంగు చామన చాయ, ఎవరికైనా కనిపిస్తే తెలుపగలరని అన్నారు. పోలీసులు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

# మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

## – ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్





**ఉప్పల్, ఆగస్టు 28 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా లో మల్లాపూర్, మీర్ పేట్ హెచ్ బి కాలనీ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ లు విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం నాలుగు వందల సంవత్సరాల క్రితమే పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ , మీర్ పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య , పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ , గజ్జెల సత్యరాజ్ గౌడ్ , అంబాల నారాయణ గౌడ్ ,కు రెళ్ళ వేములయ్య గౌడ్ , గౌడ యువజన సంఘం నాయకులు,వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# మొదటిసారి ఉద్యోగం పొందే యువతకు సదవకాశం..

భారత ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉపాధిని ప్రోత్సహించడానికి ప్రధాన మంత్రి విక్షిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాన్ని తీసుకువచ్చింది. ఉపాధి, ఆర్థిక స్వాలంభన ప్రోత్సహించడానికి గణనీయమైన కృషిలో భాగంగా, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విశాల్ అగర్వాల్ హైదరాబాద్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ భారత యజమానుల సమాఖ్య %-ాూడూ% ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రధాన మంత్రి విక్షిత్ భారత్ రోజ్‌గార్ యోజన, %జ్రూఖీూ ?%?ద్వారా ఇటీవలి ప్రక్రియ సరళీకరణలు, సాంకేతిక పురోగతులపై అవగాహన కల్పించారు.భారతదేశ విస్తారమైన శ్రామిక శక్తికి అధికారికీకరణ, సామాజిక భద్రతను ప్రోత్సహిస్తున్నట్లు విశాల్ అగర్వాల్ తెలిపారు. ముఖ్యంగా తయారీ రంగాలలో 3.5 కోట్ల ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ పథకం సామర్థ్యాన్ని అగర్వాల్ వివరించారు. ఈ పథకం కింద, మొదటిసారి %జ్రూఖీూ%లో నమోదు చేసుకునే యువతకు ప్రభుత్వం నుండి అందే సహాయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి విక్షిత్ భారత్ రోజ్‌గార్ యోజన ముఖ్య ప్రయోజనాలను ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ విశాల్ అగర్వాల్ వివరించారు.

## అనాధ వృద్ధ శరణాలయంలో నీలారపు శ్రీపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు, భార్గవి గార్డెన్స్ అధినేత నీలారపు శ్రీపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ప్రేమ సదన్ అనాధ వృద్ధాశ్రమాలయంలో అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,శ్రీపాల్ యాదవ్ మిత్రులు భాషిపాక ఎల్లేష్, దీకొండ విష్ణు, పేరపు నరేష్, జోగు సుదర్శన్, జోగు మధు తదితరులు ఉన్నారు.

## నూతన వినాయక మండపాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్


### -ఐక్యతకు మారుపేరు శ్రీనగర్ కాలనీ : కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, ఆగస్టు 28 ( నమస్తే హైదరాబాద్):** చిలుకా నగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో కాలనీ అసోసియేషన్ సభ్యుల సొంత నిధులతో నిర్మించుకున్న నూతన వినాయక షెడ్, మండపాన్ని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు, కార్పొరేటర్ బండాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వినాయక చవితి పండగ పర్వదినాన కాలనీ అధ్యక్షులు, కాలనీ సభ్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వినాయక చవితి పండగ పర్వదినాన నూతన వినాయక మండపం, షెడ్ ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కాలనీ అసోసియేషన్ సభ్యుల ఐక్యతకు మారుపేరుగా నిలిచిన శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ సొంత నిధులతో షెడ్డు ఏర్పాటుకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్యాలెన్స్ వర్క్ ప్రహరీ గోడ ఎత్తు పెంచడం,గేట్,సిమెంట్ ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పోల్ అండ్ లైట్ ని ఏర్పాటు చేస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు కొండయ్య, మురళీధర్ రెడ్డి , శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, యువ సాయి , ప్రభాకర్ రెడ్డి, దినేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి భోజనం హెూటల్ ను ప్రారంభించిన ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన వన్నెకాల కుమార్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన నూతనంగా అన్నపూర్ణ దేవి మెస్ హెూటల్ ఏర్పాటు చేశారు ఈ హెూటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై సృజన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి అన్నపూర్ణ దేవి మెస్ హెూటల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రధాన చౌరస్తాలో స్థానిక ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సంకల్పంతో ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిసి సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, సీతారాంపురం మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస జనరిక్ మెడికల్ షాప్ ను ప్రారంభించిన మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 28 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో శ్రీనివాస జనరిక్ మెడికల్ షాప్ ను మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమాని శ్రీనివాస్ చారి ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలపై మొగ్గు చూపాలని ఈ సందర్భంగా సూచించారు. మందులను సరసమైన ధరలకు అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నయీం , చింతల బాబు , హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, హబ్సిగూడ డివిజన్ సెక్రటరీ షేక్ షబీర్ , ధర్మరాజు, శ్రీనివాస్ చారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ కార్యాలయం ప్రారంభం





**ఉప్పల్, ఆగస్టు 28 ( నమస్తే హైదరాబాద్ ):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకా నగర్ శాఖ కార్యాలయం చిలుక నగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ లో ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం వినాయక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిలుకానగర్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సంఘీ స్వామి యాదవ్,కో కన్వీనర్లు తెలంగాణ సంపత్,ముత్యాల కృష్ణారెడ్డి,మొత్కపల్లి రాజేష్,దాసరి యాదగిరి, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ, మాజీ ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ దేవసాని బాలచందర్, మాజీ కన్వీనర్ రామ్ రాజ్ యాదవ్, చిలుకా నగర్ గ్రామ పెద్దలు జగదీష్ జోషి, అంబటి జగదీష్ ముదిరాజ్, పాల్వంచ విఠల్, పుప్పాల వేంకటేశ్వర్లు, ముక్కల రామకృష్ణ, పలుగుల యాదగిరి, అజయ్ గుప్తా, తిరుపతి సత్యనారాయణ యాదవ్, జెల్లి మోహన్, కొంపల్లి రవి, విద్యాసాగర్, చంద్రయ్య, గోనె శ్రీకాంత్, ఉమేష్ సింగ్, దత్తసాయి, కొండల్ రావు, అలే నరేందర్, శివ కోఠి, అనీల్, లక్ష్మణ్, రాంచందర్, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గణపతి హెూమంలో పాల్గొన్న రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్, ఆగస్టు 28 ( నమస్తే హైదరాబాద్ ):** గణేష్ నవరాత్రుల సందర్భంగా రామంతపూర్ కట్టమైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రత్యేక గణపతి హెూమం కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ గణనాథుడు విఘ్నాలను తొలగించి సర్వజనులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తు, రామంతపూర్ ప్రజలు అభివృద్ధి, ఆనందం, ఐకమత్యంతో ముందుకు సాగాలని గణపతి ఆశీస్సులు కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన ఆచార్య, వాక నరసింహారావు, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయాలు సాధిద్దాం



**నమస్తే హైదరాబాద్ :** గత 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి టిడిపి ప్రభుత్వం భారీగా పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని రాష్ట్ర ప్రజలకు సాగించిన దసరా వారి పోరాటంలో నేలకొరిగిన అమరవీరుల ఆశయాలను సాధిద్దామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. విద్యుత్ చార్జీల పెంపు వ్యతిరేక పోరాట అమరవీరులైన విష్ణువర్ధన్ బాలస్వామి రామకృష్ణ చిత్రపటానికి నేడు బస్టాండ్ ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జోహార్ అర్పించారు.అనంతరం వీరన్న మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు అనుకూల విధానాలపై తెలుగు ప్రజలు సాగించిన గొప్ప తిరుగుబాటు అని అన్నారు. బహుళజాతి కంపెనీల ఆదాయాలను పెంచడానికి నాటి చంద్రబాబు తెలుగు ప్రజలపై కరెంటు చార్జీల రూపంలో మోయలేని భారాన్ని నిరసిస్తూ మూడు నెలల నిరంతర పోరాటం సాగిందని అన్నారు. అందులో భాగంగా 2020 ఆగస్టు 28న హైదరాబాదులోని బషీర్బాగ్ వద్ద 50,000 మంది ర్యాలీగా వస్తుంటే వారిపై కాల్పులు జరిపారని ముగ్గురు చనిపోగా వందలాదిమంది క్షతగాత్రులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇనుపకంచలు వేసి గుర్రాలతో తొక్కించటం టియర్ గ్యాస్ వాటర్ క్యాన్లతో దాడి చేసి అమాయకులైన వందలాదిమందిపై కేసులు నమోదు చేశారని అన్నారు. ఆ పోరాటంలో మరణించిన విష్ణువర్ధన్ బాలస్వామి రామకృష్ణులు తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. నేడు కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బషీర్బాగ్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజానికం వర్గ పోరాటాలలో సమీకృతులై పాలకవర్గాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు గజ్జి యాకయ్య, వెంకన్న వెంకటయ్య సాయిలు నరేష్ లక్ష్మి విజయ వెంకటమ్మ నిర్మల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## నాచారం డివిజన్ ప్రజలను విఘ్నేశ్వరుడు చల్లగా చూడాలి: కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, ఆగస్టు 28 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వారి నివాసంలో బుధవారం మట్టి వినాయకుని ప్రతిష్టించి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని కోరినట్లు కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ కుమారుడు సాయి దేవ్, కూతురు సాహితి పాల్గొన్నారు.

## కె ఎల్ మహేంద్ర నగర్ లో విఘ్నేశ్వరునీ వేడుకలు



**పోచారం ఆగస్టు 28 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని కేఎల్ మహేంద్ర నగర్ దివ్యాంగుల సకలాంగుల కాలనీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు పూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం శ్యాం కుమార్, కోశాధికారి జింకల యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ పి ఎల్లయ్య, ఎస్.కె అన్వర్ భాష, రాజు గౌడ్, టి అజయ్ కుమార్, ఎం ఉపేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత బడుగు బలహీన వర్గాల స్నేహశీలి కట్టా వెంకటనారాయణ



**నమస్తే హైదరాబాద్ :** బహుజనోద్యమ నేత పీడిత, తాడిత ప్రజా పక్షపాతి దళిత బడుగు బలహీన వర్గాల స్నేహశీలి కట్టా. వెంకట నారాయణ11వ వర్ధంతి కార్యక్రమం అంబేద్కర్ అథ్లెటిక్ అండ్ డ్రెమటిక్ అసోసియేషన్ జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ,ధమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం గురువారం జరిగింది.దళిత, బహుజన, విప్లవ, వామపక్ష ప్రజా సంఘాలా నాయకులు పాల్గొన్ని మాట్లాడుతూ కట్టా వెంకట నారాయణ తన జీవితాంతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యత కోసం కృషి చేశారని, దళిత మహాసభ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని అనగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేశారని గుర్తు చేసుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారం సాధించినప్పుడు దళితుల జీవితాలు బాగుపడతాయని, బహుజన భావజాలంతో పనిచేసారని కట్టా వెంకట నారాయణ స్మృతులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గేరా.చిరంజీవి, రావులకొల్లు. బ్రహ్మనందం, గాండ్ల.హరి ప్రసాద్, కళ్ళగుంట. మోహన్ రావు, డి.సి.హెచ్ మాల కొండయ్య, శ్రీరామ. మాలకొండయ్య, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పిడి డాక్టర్ సయ్యద్ ఆసిఫ్ ఉద్దీన్,గంటెనపల్లి. సూర్య నారాయణ, రేణమాల.అయ్యన్న చనమాల.బ్రహ్మయ్య,కందిపాటి. కృష్ణారావు, ముప్పవరపు.కిషోర్, చనమాల.కోటేశ్వరరావు జె.నరసింహ, కట్టా.శివసాగర్, పంది. వెంకటగిరి రావు, పొనుగోటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగం రూపకర్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. కట్టా వెంకట నారాయణ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# అంతర్గత రోడ్లు, డివైడర్, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి...

### వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి..










**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీ డబ్ల్యూ ఎం సీ) 43వ డివిజన్ మామునూరు పరిధిలోని ఎంటి కార్యాలయం నుంచి పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ గేటు వరకు సిసి రోడ్ మరియు కల్వర్టు నిర్మాణం సుమారు రూ. 86 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ డివైడర్ పనులకు నేడు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...

తొలుత వన మహోత్సవంలో భాగంగా (పీ టీ సీ)లో నగర మేయర్ గుండు సుధారాణి, పీ టీ సీ ప్రిన్సిపాల్ పూజ తో కలిసి మొక్కలను నాటిన ఎమ్మెల్యే నాగరాజు...

తదనతరం పీ టీ సీ పరిపాలన భవనం నందు సుమారు 86 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి పనులు చేపిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి, కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించిన పిటిసి ప్రిన్సిపాల్, పోలీస్ అధికారులు తదితరులు....

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:..

"మామునూరు పరిధిలో ప్రజలకు భద్రతతో కూడిన, ప్రామాణిక రవాణా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఈ సిసి రోడ్ డివైడర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. ట్రాఫిక్ పెరగడం, ప్రమాదాల నివారణ జరగడం, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ మార్గం అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం. ప్రజల అభివృద్ధికి, శాశ్వత సదుపాయాల ఏర్పాటు కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను," అని పేర్కొన్నారు.

ఈ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు నాకు చాలా అవినాభావ సంబంధం ఉందని నేను గతంలో పోలీస్ అధికారిగా ఎస్సై నుండి సిపి వరకు అంచలంచెలుగా ఎదుగుతూ ముందుకు వచ్చాను పోలీస్ కష్ట నష్టాలు ఇబ్బందులు అన్నీ నాకు తెలుసు కాబట్టే మీకు కావలసిన మౌలిక సదుపాయాలు అన్ని అలాగే పీ టీ సీ ప్రిన్సిపాల్ పూజ సూచన మేరకు వాటర్ ట్యాంక్, ఓపెన్ జిమ్, అంతర్గత రోడ్లు ఒక్కటి ఒక్కటిగా పూర్తి చేయించే బాధ్యత నాది అన్నారు...

"ప్రతి ఒక్కరూ తన వాతావరణాన్ని కాపాడాలనుకుంటే మొక్కలు నాటడం తప్పనిసరి. ప్రకృతిని ప్రేమించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. పరిసరాలను పచ్చగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో పీ టీ సీ ప్రిన్సిపాల్ పూజ, స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు మరియు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు....

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సెయింట్ పీటర్ స్కూల్ వరకు 1.70 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వెడల్పు సెంట్రల్ డివైడ్ 74.50 లక్షల రూపాయలతో కోటారెడ్డి నగర్ వద్ద గల హీరో షోరూం వద్ద నుండి వాసవి నగర్ కల్వర్టు వరకు సి.సి కాలువ నిర్మాణ పనులకు ఆయన గురువారం అధికారులు పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు వెడల్పు సెంట్రల్ డివైడ్ పనులకు శంకుస్థాపన చేయటం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగూరు నారాయణ సహకారంతో కందుకూరు పట్టణం అభివృద్ధి వైపుగా దూసుకెళ్తుందని తెలిపారు.శాసనసభ్యుడిగా నన్ను గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందటానికి కృషి చేస్తానని తెలిపారు.కందుకూరు పట్టణ ప్రజల అవసరాల తగ్గట్లు నూతనంగా రోడ్ల వెడల్పు, డివైడర్, కాలువలు నిర్మాణం పనులు చేపడుతున్నందువలన ప్రజలందరూ సహకరించి పట్టణ అభివృద్ధికి తమ వంతు భాగస్వాములు కావాలని కోరారు. ఆయన హీరో మోటార్స్ షోరూమ్ మధ్య నుంచి నూతనంగా నిర్మిస్తున్న కాలువ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన పట్టణ ప్రజలు పార్టీ నాయకులు అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, మున్సిపల్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు , చదలవాడ కొండయ్య, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నజీర్, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, రావి వెంకటేశ్వర్లు, మహర్షి శ్రీను, షేక్ సలాం, షేక్ రూబీ, కల్లూరి శైలజ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మున్న, చనమాల శ్రీధర్, సుదర్శి శ్యామ్, షేక్ మూస, చుండి అక్కయ్య, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, గొంది నర్సింగరావు, అత్తంటి శ్రీహరి నాయుడు కొత్తూరి వెంకట సుధాకర్, వడ్డెళ్ళ వెంకట్రావు అశ్విని సుధారాణి, కంసాని మయూరి, ఎస్తేరమ్మ అన్ని వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విభిన్నప్రతిభావంతుల మెడికల్ క్యాంపు లో ఎమ్మెల్యే ఇంటూరి. నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** విభిన్న ప్రతిభావంతులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం ఉదయం ప్రభుత్వం కందుకూరు నియోజకవర్గం లోని విభిన్న ప్రతిభావంతుల కొరకు మెడికల్ క్యాంపు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కందుకూరు నియోజకవర్గంలో కందుకూరు, గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు మండల కేంద్రంలలో విభిన్న ప్రతిభావంతుల విద్య అభివృద్ధికి భవితా సెంటర్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.విభిన్న ప్రతిభావంతుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని ఆదుకొని సమాజంలో వారంతట వారు బతుకుతెరువు పొందే విధంగా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు.గత ప్రభుత్వంలో విభిన్న ప్రతిభావంతులకు 3000 రూపాయలు పెన్షన్ అందించేవారని కానీ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వారి పెన్షన్ 6000 రూపాయలకు పెంచిందని తెలిపారు.యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ చదువుకొని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తుందని తెలిపారు.మన కందుకూరు నియోజకవర్గం లో మొత్తం 373 మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని వారికి ప్రతి వారం ఫిజియోథెరపీ డాక్టర్చే పరీక్షలు చేయిస్తూ నిరంతరం వారికి ఐ ఈ ఆర్ టి టీచర్ల ద్వారా విద్యాబోధనను అందించడం జరుగుతుందని తెలిపారు.విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల కొరకు ప్రభుత్వం డాక్టర్స్ ని పంపించి మన నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన అలి మెకో కంపెనీ కి అవసరమైన సిపి చైర్స్, వీల్ చైర్స్, హియరింగ్ హెడ్స్, బ్రెయిలీ కిట్, ట్రై సైకిల్స్ ను అందిస్తున్నారనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో కమండల ఎంఈఓ ఎం ఎన్ కె శర్మ, కె సుబ్బారెడ్డి, నెల్లూరు జిల్లా సీఎమ్ఓ పెంచలయ్య, కోఆర్డినేటర్ ప్రసాదరావు, తహసీల్దార్



వి.లావణ్య ఎంపీడీవో రత్నజ్యోతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు , ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రెసిడెన్షియల్ మైనారిటీ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసి భోజన సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి....

## దామెర చెరువును నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించి చెరువు విస్తీర్ణత గురించి అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి...









**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని జక్కులొద్ది

తెలంగాణ రెసిడెన్షియల్ మైనారిటీ పాఠశాలను ఎంపీ కడియం కావ్య మరియు జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విద్యార్థులతో సమావేశమై, భోజన విధానాలు, గుణనిల్వలు, విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, అందుతున్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొని అధికారులకు పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి వివరించారు. అధికారుల ఈ ఆకస్మిక సందర్శన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భాన్ని అధికారులద్వారా విద్యారంగంపై తీసుకుంటున్న శ్రద్ధను ప్రతిబింబించే దృష్టికోణంగా పరిగణించవచ్చు.

తదనంతరం జూనియర్ కళాశాల విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై, వారికి విద్య పట్ల దృఢమైన ఆసక్తి కలిగి ఉండాలని సూచించారు. క్రీడల పట్ల ఉన్న మక్కువ మంచిదే కానీ, చదువులోనూ ప్రతిభ కనబర్చాలని, పరీక్షల్లో ఫెయిల్ అయినా నిరుత్సాహం చెందకుండా మళ్లీ ప్రయత్నించి విజయం సాధించాలని విద్యార్థులు మీరు బాగా చదివి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు....

అనంతరం పాఠశాలలో జరిగిన తనిఖీ సందర్భంగా, క్రీడా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పాఠశాలలో క్రీడా వసతులు, క్రీడా సామాగ్రి అందుబాటులో ఉన్నాయా? లేకపోతే తానే తన సొంత నిధులతో అవసరమైన సామాగ్రిని అందజేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థులు క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఉత్తమంగా ఎదుగుతారని, చదువు మాత్రమే కాకుండా క్రీడల్లోను ప్రతిభ కనబర్చేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది ఎమ్మెల్యే అభినందనీయ అభిప్రాయాన్ని ప్రశంసించారు....

హాస్టల్ డార్మెటరీలో "పైకప్పు ఇలా నీరు కారుతూ ఉంటే, ఇది ఎక్కువ రోజులు నిలవదు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. విద్యార్థుల భద్రతకి ఇది చాలా కీలకం" అని అధికారులను ఆదేశించారు.అలాగే, విద్యార్థులు పడే ఇబ్బందులపై పూర్తి సమాచారం సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని, హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, నాణ్యత పెంచాలని సూచించారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు..

జిల్లాలో నిన్నటి నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, దామెర చెరువులో నీటిమట్టం పెరుగుతున్న పరిస్థితిని పరిశీలించేందుకు ఎమ్మెల్యే నాగరాజు , ఎంపీ కడియం కావ్య , మరియు జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి చెరువు ప్రాంతాన్ని సందర్శించారు...

ఈ సందర్శనలో వారు చెరువు విస్తీర్ణం, నిల్వ సామర్థ్యం, నీటి ప్రవాహం, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహం వివరాలను సమీక్షించారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అవసరమైతే తక్షణ సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# ఎనుమాముల మార్కెట్ వాటర్ ట్యాంక్ నుంచి హ్యాపీ హెూమ్స్ టవర్స్ వరకు హెచ్.డి.పీ.ఈ 160ఎం ఎం డయా మంచినీటి పైప్లైన్ కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు...

## ఎస్ ఆర్ నగర్ గ్రామంలో లో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపడుతున్న సిసి డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్...









**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల హ్యాపీ హెూమ్స్ టవర్స్ నందు నేడు ఎనుమాముల మార్కెట్ వాటర్ ట్యాంక్ నుంచి హ్యాపీ హెూమ్స్ టవర్స్ వరకు హెచ్.డి.పీ.ఈ 160ఎం ఎం డాయా మంచినీటి పైప్లైన్ కోసం శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

"ప్రజల పర్యవేక్షణలో నాణ్యమైన తాగునీటి సరఫరా అందించడం మా ముఖ్య కార్యం. ఈ పైప్లైన్ నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇక్కడ హ్యాపీ హెూమ్స్ టవర్స్ కి తాగునీటి సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. ప్రభుత్వం అన్ని దిశల్లో అభివృద్ధిని కోరుకుంటోంది. మిషన్ భగీరథ వల్ల అనేక ప్రాంతాలు అనుకూలత పొందుతాయి అన్నారు. ఇది ప్రజలకు శుద్ధమైన, సరిపడా నీటి సరఫరాకు మంచి అడుగు, మిషన్ భగీరథ నీళ్లు పంపిణీ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నాము అన్నారు..

అంతకుముందు ఎస్ ఆర్ నగర్ లో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపడుతున్న సిసి డ్రైనేజ్ వ్యవస్థను జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మరియు ఎంపీ కడియం కావ్య తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతరం పూర్తిగా చెత్తతో పేరుకుపోయి ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పరిశీలించి స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిగా డ్రైనేజీ పనులు పూర్తి చేయించి చుక్క నీరు నిలవకుండా చూస్తాన్న ఎమ్మెల్యే నాగరాజు...

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# బిజెపి మోడీ నిర్లక్ష్యం వల్ల యూరియ కొరత-ఏఎంసి చెర్మన్ తిరుపతమ్మ

**నమస్తే హైదరాబాద్ :** కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అసమర్థత నిర్లక్ష్యం వల్లనే దేశంలో మన రాష్ట్రంలో రైతులు యూరియ కొరతా ఏర్పడిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సాధారణ 5 వ కమిటీ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత తీర్చడంలో విఫలమయ్యారని, కేవలం బిజెపి ప్రభుత్వం అధికార కోసమే పరితపిస్తుందని రైతులను బిజెపి మోసం చేస్తుందన్నారు. అదేవిధంగా మార్కెట్లో ఉన్న సమస్యలపై చర్చించారు. వారు మాట్లాడుతూ శనివారం, ఆదివారం పశువుల సొంత ఉన్నందున ఖమ్మం సూర్యాపేట నందిగామ ఆంధ్ర నెల్లూరు గుంటూరు నుండి కొనుగోలు అమ్మకారులు చేసుకునే రైతులకు వ్యాపారస్తులకు చెక్ పోస్ట్ ల వద్ద కొంతమంది బజరంగ్దళ్ పేరు మీద పోలీసులకు సమాచారం ఇచ్చి వాహనాలు అపుతున్నారని లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పశువులను గోశాలలకు తరలించటం, దానిద్వారా వ్యాపారాలు సజావుగా సంత జరగడం లేదన్నారు. కోదాడ సంత మినహా మిర్యాలగూడెం, నందిగామ, సూర్యాపేట, ఖమ్మం అన్ని సంతలు సజావుగా జరుగుతున్నాయని కేవలం కోదాడ సొంత నుండి వెళ్లే వాహనాలు మాత్రమే ఆపి రైతులను వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇట్టి విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారాన్ని మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ బషీర్, గ్రేడ్ వన్ సెలక్షన్ సెక్రటరీ రాహుల్, నెంబర్లుబిజెపి మోడీ నిర్లక్ష్యం వల్ల యూరియ కొరత. ఏఎంసి చెర్మన్ తిరుపతమ్మ. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అసమర్థత నిర్లక్ష్యం వల్లనే దేశంలో మన రాష్ట్రంలో రైతులు యూరియ కొరతా ఏర్పడిందని వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సాధారణ 5 వ కమిటీ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి బండి సంజయ్ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత తీర్చడంలో విఫలమయ్యారని కేవలం బిజెపి ప్రభుత్వం అధికార కోసమే పరితపిస్తుందని రైతులను బిజెపి మోసం చేస్తుందన్నారు అదేవిధంగా మార్కెట్లో ఉన్న సమస్యలపై చర్చించారు వారు మాట్లాడుతూ శనివారం ఆదివారం పశువుల సొంత ఉన్నందున ఖమ్మం సూర్యాపేట నందిగామ ఆంధ్ర నెల్లూరు గుంటూరు నుండి కొనుగోలు అమ్మకారులు చేసుకునే రైతులకు వ్యాపారస్తులకు చెక్ పోస్ట్ ల వద్ద కొంతమంది బజరంగ్దళ్ పేరు మీద పోలీసులకు సమాచారం ఇచ్చి వాహనాలు అపుతున్నారని లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పశువులను గోశాలలకు తరలించటం దానిద్వారా వ్యాపారాలు సజావుగా సంత జరగడం లేదన్నారు

# సాగులో ఉన్న పంటను ఈ క్రాప్ చేసుకోవాలి.. ఏవో శేషారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :**,మండలం లోని శ్యామీరుపాలెం రైతుసేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి గురువారం నిర్వహించారు. సాగు అవుతున్న పంటలలో అనుసరించాల్సిన మెళుకువలు , చీడపీడల నివారణ పై అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ పొలాలను పంట వేసిన వేయనున్న ఈ పంటలో నమోదు చేసుకోవాలని కోరారు. వ్యవసాయ యంత్రాల సర్వే లో రైతులు తమ దగ్గర ఉన్న ట్రాక్టర్ గొర్రు నాగళ్లు ఇతర యంత్రాలను వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని తెలియచేసారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# డీజే లు వద్దు భజనలు ముద్దు....

## అంతరించిపోయిన సంస్కృతి సంప్రదాయాలను వెలికితీస్తూ వినాయక చవితి పండుగను జరుపుకుందాం....

## నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ ....



**నమస్తే హైదరాబాద్ :** గురువారం నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ కార్యాలయంలో ఇంటర్వ్యూలో భాగంగా. మీడియాతో మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వినాయక చవితి పండుగ జరుపుకుంటున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం. భక్తిశ్రద్ధలతో సాంస్కృతి సంప్రదాయాలతో శాంతియుతంగా వినాయక చవితి నవరాత్రులు జరుపుకోవాలని. కోలాటాలతో. భజనలతో. భక్తి పాటలతో. ప్రతి ఒక్కరు మండపాల వద్ద ప్రతిరోజు కలిసికట్టుగా వినాయక చవితి పూజలో పాల్గొంటూ సంతోషంగా జరుపుకోవాలని. ముఖ్యంగా మండపాల వద్ద లైటింగ్ సీసీ కెమెరాలు విద్యుత్ తీగలు వంటివి అందరు ఏర్పాటు చేసుకోవాలి. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మన నుండి పోలీస్ ప్రొడక్షన్ వినాయకుని ఏర్పాటు చేసినప్పటి నుండి నిమజ్జనం వరకు పోలీస్ బందోబస్తు మీకు ఏర్పాటు చేస్తాము శాంతియుతంగా ర్యాలీలు నిమజ్జనం జరుపుకోవాలని స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి. డీజేలు లేకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని. ఎవరికి ఇబ్బంది కలిగించకుండా అందరూ కలిసికట్టుగా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి పండుగను నిమర్జనం వరకు జరుపుకోవాలి వాగులు వంకలు నిండి ఉన్నాయి కాబట్టి నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఫైర్ ఇప్పంది జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాలు మండపాల వద్ద ఏర్పాటు చేసుకోవాలి. అంబులెన్సుకు హార్ట్ పేషెంట్లకు చిన్న పిల్లలకు విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. వినాయక చవితి నిమజ్జనం కార్యక్రమాలు మండప వివాహకులు దగ్గరుండి చూసుకోవాలి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలి ఏ విషయంలో ఏ ఇబ్బంది కలిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయండి. లేదా 100కు డయల్ చేయండి. మరొకసారి అందరూ శాంతియుతంగా వినాయక చవితి పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# డీజే లు లేకుండా... భక్తి శ్రద్ధలతో భజనలతో పూజించాలి సజావుగా నిమర్జనం చేసుకోవాలి....



## మేము మీకు సహకరిస్తాం మీరు కూడా మాకు సహకరించండి....

## ఎస్సై గురుస్వామి...

### నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం:-

గురువారం తాడూరు ఎస్సై గురుస్వామి మాట్లాడుతూ. మండలంలోని అన్ని గ్రామాల వినాయకులను ఏర్పాటుచేసిన మండపాల నిర్వాహకులు మండపాల వద్ద అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలి. తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో మండపాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. పురాతన కాలంలో భజనలతో కోలాటాలతో మంచి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేవారు ప్రస్తుతం డీజే ఏర్పాటు చేస్తున్నారు వని శబ్దం కాలుష్యం పర్యావరణం కల్పితం లేకుండా చెక్కభజన వంటి ఎన్నో రకాల భజనలు ఉన్నాయి ఎవరికి నచ్చిన విధంగా వాళ్ళు భజనలు చేసుకుంటే బాగుంటుంది. అంతరించిపోతున్న కలలను వెలిగితీస్తూ వినాయక చవితి మండపాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. 10 గంటల వరకే ఏ కార్యక్రమం చేసిన ఆ తర్వాత సౌండ్ మైక్ సౌండ్ అధిక ధ్వని కలిగించే వాటిని పెట్టకూడదు. నిమజ్జనానికి నాయకులను తరలించేటప్పుడు వాగులు వంకలు ఇటీవల కురిసిన వర్షానికి అధిక నీరు ప్రవహిస్తుంది. నిమర్జనం చేసేటప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించాలి ప్రమాదవస్తు ఏమైనా జరిగే అవకాశాలు ఉన్నా జరిగిన వెంటనే స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి లేదా 100 ఫోన్ చేయగలరు. నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలి నిమజ్జనం చేయడానికి వెళ్లేటప్పుడు మద్యం గాని చెడు పానీయాలు కానీ తీసుకోకూడదు జరగరాని ప్రమాదం జరిగితే మీ కుటుంబానికి మీరు దుఃఖాన్ని కలిగించిన వారు అవుతారు .మండలానికి చెడ్డపేరు వస్తుంది కాబట్టి. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను నిమర్జనం వరకు అన్ని జాగ్రత్తలు పాటిస్తూ . మనమందరం ఈ పండుగను జరుపుకుందాం.మేము మీకు సహకరిస్తాము మండల ప్రజలు గ్రామాల ప్రజలు కూడా మాకు సహకరించగలరు.


ఈ వినాయక చవితి పండగను కొందరు మూడు రోజులకు వినాయకుని తీస్తారు కొందరు ఐదు రోజులకు తీస్తారు. కొందరు ఏడు రోజులకు. కొందరు 9 రోజుల కు మరికొందరు. కొందరు 11 రోజులకు తీస్తారు ఏ సమయంలోనైనా వినాయకుని నిమజ్జనానికి తరలించేటప్పుడు. అన్ని జాగ్రత్తలు పాటించాలి. డిజె సౌండ్ లేకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి వినాయకుని తీసుకొని వెళ్లాలి. నిమజ్జనం పూర్తి చేసుకోవాలి. అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే. చట్టపరంగా మేము చర్య తీసుకుంటామని తాడూరు ఎస్సై గురు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

# మరో బాంబ్ పేల్చిన వాతారణ శాఖ..

తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ మరోసారి వర్షసూచన చేసింది. తెలంగాణలో రెండు రోజులపాటు, ఏపీలో వారం రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉందని ప్రకటించింది. బంగాళాఖాతంలోని అల్పపీడనం బలహీన పడినప్పటికీ.. ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కంటిన్యూ అవుతాయని తెలిపింది. రెండు రాష్ట్రాలకు రాబోయే మూడు రోజులకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీన పడిందని.. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

ఏపీలోని పలు జిల్లాల్లో మరో వారం రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ందన్నారు విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథకుమార్. అల్పపీడనానికి నైరుతి దిశగా ఉన్న జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా.. అల్లూరి, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాలో రాబోయే 24గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తాయని.. అందులోనూ.. ఉత్తర తెలంగాణపై అధిక ప్రభావం ఉంటుందన్నారు జగన్నాథకుమార్.

బంగాళాఖాతంలోని అల్పపీడనం బలహీన పడడంతో వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు హైదరాబాద్ వాతావరణశాఖ అధికారి శ్రీనివాస్. అయితే.. కొన్ని జిల్లాల్లో మాత్రం రెండు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే చాన్స్ ఉందని చెప్పారు. బంగాళాఖాతంలోని అల్పపీడనం ఛత్తీస్‌గఢ్ మీదుగా మధ్యప్రదేశ్ వైపు పయనించే అవకాశం ఉందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఆయా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఇక.. ఇప్పటికే




తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలను భారీ వర్షాలు వరదలతో ముంచెత్తాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అత్యధిక వర్షపాతాలు నమోదు అయ్యాయి. అటు.. ఏపీలోనూ పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే.. తెలంగాణకు రెండు రోజులు, ఏపీకి వారంరోజుల పాటు వాతావరణశాఖతీ వర్షసూచన చేయడం భయపెడుతోంది. అటు.. వాతావరణశాఖ హెచ్చరికలతో ఏపీ,తెలంగాణలోని ప్రభుత్వాలు అప్రమత్తం అయ్యాయి. ఆయా జిల్లాల్లోని అధికారులను అలర్ట్ చేస్తున్నాయి.

# విద్యుదాఘాతంతో జేఎల్ఎం మృతి

పాలమూరు పట్టణం లో వినాయక చవితి పండుగ పూట విషాదం చోటు చేసుకున్నది. విద్యు త్ సరఫరాకు అంతరాయం కలుగడంతో సరి చేసేందుకు స్తంభంపైకి ఎక్కిన జూనియర్ లైన్‌మన్ విద్యుఘాతానికి గురై మృతి చెందాడు. పాలమూరు నగరంలోని కురుహిణిశెట్టికాలనీ, బండ్లగేరి ప్రాంతాలకు బుధవారం అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో కాలనీవాసులు అధికారులకు ఫోన్లు చేశారు. దీం తో వారు అందుబాటులో ఉన్న జూనియర్ లైన్‌మన్లు అరుణ్‌కుమార్, పవన్‌లను అక్కడికి పంపించారు. వారిద్దరూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు చేరు కొని ఏబీస్విచ్ ఆఫ్ చేశారు. ఆ తర్వాత అరుణ్‌కుమార్ స్తంభంపైకి ఎ క్కాడు. కానీ మూడు ఫేస్‌లలో ఒక ఫేస్‌కు విద్యుత్ సరఫరా ఉండ టంతో, ఆ తీగను పట్టుకోవడంతోనే షాక్‌కొట్టి స్తంభంపై నుంచి కింద పడిపోయాడు. అక్కడే ఉన్న పవన్, స్థానికులతో కలిసి అతడిని జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అతడు అప్ప టికే చనిపోయిన ట్లు వైద్యులు నిర్ధారించా రు. అసలే అర్ధరాత్రి, పైగా వర్షం కురు స్తోంది. ఆ సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ స్తం భం ఎక్కాలంటే కచ్చితంగా ఎల్‌సీ తీసుకో వాలి. చేతులకు గ్లౌజ్‌లు ధరించాలి. ఏబీ స్విచ్ బంద్ చేయగానే, సరఫరా మొత్తం ఆగిపోతుందని భావించిన అరుణ్ స్తంభం పైకి ఎక్కి ప్రాణాలను కోల్పోయాడు. దేవ రకద్ర మండలం చిన్నరాజమూరుకు చెం దిన అరుణ్‌కుమార్ రెండేళ్ళ క్రితమే జేఎల్‌ఎంగా చేరారు. తండ్రి గోపాల్‌కు ముగ్గురు కొడుకులు, ఓ కూతురు ఉ న్నారు. వారిలో అరుణే పెద్దవాడు. ఊళ్లో ఇల్లు కడుతున్నారు. ఇల్లు కట్టిన తరువాత పెళ్ళి చేసుకుం దామని అనుకున్న తరుణంలో అతడు మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీ రుమున్నీరుగా విలపించారు. గురువారం జనరల్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వ హించి, మృతదేహానికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అంత్యక్రియ లు పూర్తయ్యేంత వరకు డీఈ లక్ష్మణ్, ఏడీ శౌర్యానాయక్, ఏఈ హరినా థాచారి అక్కడే ఉన్నారు.



# అసెంబ్లీ సమావేశాల్లో దానిపైనే ప్రధాన చర్చ..



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 (శనివారం) నుంచి ప్రారంభం కాబోతున్నాయి. మూడు నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం ఉ ంది. కాళేశ్వరంపై కమిషన్ నివేదిక గురించి చర్చించడమే ప్రధాన అజెండా. అత్యంత కీలకమైన అంశం కావడంతో.. ఇరుపక్షాల మధ్య జరగబోయే వాడీవేడీ చర్చలు.. అసెంబ్లీని హీటెక్కించబోతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో నిర్ణయాలు తీసుకున్న తీరు.. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడంపై 16 నెలలపాటు విచారణ జరిపిన పీసీ.ఘోష్ కమిషన్.. జూలై 31న ప్రభుత్వానికి నివేదికను అందించింది. ఈ నివేదికపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చ జరిగింది. అధికారులతో పాటు బీఆర్ఎస్‌లోని కీలక నేతలు బాధ్యులని తేలడంతో.. అసెంబ్లీలో చర్చించి.. అందరి నిర్ణయాలు తీసుకున్న తర్వాత ముందుకెళ్తామని ఇది వరకే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీలో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామంటూ ఇప్పటికే హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు.నివేదిక వచ్చినప్పుడే ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం..

నివేదిక వచ్చినప్పుడే ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఇక ఆ నివేదికపై చర్చ అంటే.. పొలిటికల్ వైల్డ్ ఫైరే. మరోవైపు ఈ ప్రాజెక్ట్ విషయంలో అప్పటి సీఎం కేసీఆర్‌పైనే కాంగ్రెస్ ప్రధానంగా ఆరోపణలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన అసెంబ్లీకి వస్తారా? ప్రభుత్వ ఆరోపణలు, విమర్శలకు కౌంటర్ ఇస్తారా? లేదా అనేది ఉత్కంఠగా మారింది.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపైనా చర్చించే అవకాశం

ఇక.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపైనా అసెంబ్లీలో మరోసారి చర్చించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే అసెంబ్లీలో బీసీ బిల్లులను పాస్ చేసింది. మరోవైపు ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఈ రెండు బిల్లులు కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. అటు చూస్తే.. హైకోర్ట్ డెడ్‌లైన్ తరుముకొస్తోంది. కాబట్టి అసెంబ్లీ వేదికగా దీనిపై నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. బీసీలకు రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలకు మరో బిల్లు అసెంబ్లీలో పెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. మొత్తంగా అటు కాళేశ్వరం.. ఇటు బీసీలకు రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ వాడీవేడిగా జరిగే అవకాశం ఉంది.

# మొదటి రెండవ రోజు పూజలు అందుకున్న మహా గణనాథుడు....

## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం....



**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్ జూబ్లీ కాంచీపురం షాపింగ్ మాల్ ఎదురుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయం జేఎస్ డాన్స్ స్టూడియోలో మట్టి వినాయకుని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండప లో వినాయకుని ఏర్పాటుచేసిన నిర్వాహకులు మాట్లాడుతూ.... ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రసాయనలతో కూడిన విఘ్నేశ్ లను అమ్ముతున్నారు. భక్త జనం కొంటున్నారు వినాయక చవితి జరుపుకుంటున్నారు. దానివల్ల పర్యావరణం నీరు గాలి తదితర వంటివి కలుషితం అవుతున్నాయి. దీనివల్ల పంట పొలాలకు పక్షులకు సకల జీవులకు మానవాళికి అనేక రకాల అనారోగ్య సమస్యలు ప్రాణాన్ని జరుగుతుంది అందుకోసమే పురాతన కాలం నుండి మట్టి గణేశుడు ముద్దు రసాయనాలు వద్దు అనే విధంగా ఈసారి హిందూ ముస్లిం క్రిస్టియన్ సబ్కా మాలిక్ ఏక్ అనే విధంగా జర్నలిస్టులు అందరూ కలిసి మట్టి వినాయకుని ఏర్పాటు చేయడం జరిగిందని విఘ్నేష్ ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు. ఈ సందర్భంగా తెలిపారు ప్రతిరోజు ఒక మంచి కార్యక్రమం చేయాలని ఒకరోజు పండ్లు. ఫలహారాలు. ఒకరోజు అన్నదానం. ఒకరోజు పెన్ను పెన్సిల్ స్లేట్. ఒక దుస్తులు పంచడం . ఇలా రోజుకొక కొత్త కార్యక్రమం చేయడమే ఉద్దేశంగా పెట్టుకొని అందరం కలిసి మట్టి వినాయకుని ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మేమంతా ఒకటే మేము పెట్టింది మట్టి గణేష్ ని మట్టి గణేష్ ని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి మట్టి గణేష్ ని పూజించడం వల్ల ఎంతో మంచి జరుగుతుంది ఈ సృష్టికి మంచి జరుగుతుంది అని తెలిపారు. ఇకనునైనా వచ్చే సంవత్సరం నుంచి అయినా ప్రతి ఒక్కరు మట్టి గణేష్ ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని అందరం కలిసికట్టుగా మట్టి గణేష్ ను పూజిస్తే బాగుంటుంది అని ఈ సందర్భంగా మట్టి గణేష్ ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎ డాన్స్ స్టూడియో డాన్స్ మాస్టర్ మరియు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి నేత్రదానంతో ఇద్దరి జీవితాలకు వెలుగు

కందనూలు, ఆగస్టు 28 : ఒకరి నేత్రదా నం ఇద్దరి జీవితాలకు వెలుగు నిస్తుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ తెలి పారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయంలో నేత్రదా న పక్షోత్సవ కార్యక్రమాన్ని ఆ యన ప్రారంభించారు. బుధవారం కంటి పరీక్షా శిబిరంలో 68 మందిని పరీక్షించి 21 మందిని కంటి శుక్లాల శస్త్ర చికిత్స కోసం గుర్తించారు. ఆ యన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటదాస్, నేత్రాధికా రులు వెంకటస్వామి, కొ్ట్రు బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, డీవీఎల్ఎం.కుమార్, జూనియర్ అసిస్టెంట్ చెన్నకేశవ పాల్గొన్నారు.

# సినిమా




## మీరు సినిమాలు, సీరియల్స్ కు కథలు రాస్తారా?

ఆసక్తికరమైన, ఆలోచనలు రేకెత్తించే కథలతో బుల్లితెర ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఔత్సాహిక రచయితలకు గొప్ప అవకాశాన్ని అందిస్తోంది. జీ రైటర్స్ రూమ్ కేవలం ప్రతిభను వెలికితీసే ప్రయత్నం మాత్రమే కాదుఇది 'యువర్స్ ట్రూలీ %%' అనే కంపెనీ బ్రాండ్తో ప్రారంభమైన ఒక సృజనాత్మక ఉద్యమం. ఈ కార్యక్రమం జీ అన్ని ప్లాట్ఫామ్లలో కథలను మరింత సమర్థవంతంగా మార్చడమే లక్ష్యంగా మొదలైంది. సరికొత్త దృక్పథాల కోసం పెరిగిన డిమాండ్ నేపథ్యంలో, సృజనాత్మకత కలిగిన రచయితలను గుర్తించడంతోపాటు సృజనా సామర్థ్యం, రచయితల వృత్తిగత ప్రపంచం మధ్య అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఎంపికైన రచయితలకు విస్తృతమైన '%%' సంస్థలోని టీవీ, డిజిటల్, సినిమా ప్లాట్ఫామ్ల కోసం సమర్థవంతమైన, ఆకర్షణీయమైన కథలను రూపొందించే అవకాశం లభిస్తుంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న జీ రైటర్స్ రూమ్ కార్యక్రమంలో భాగంగా జీ తెలుగు ఆగస్టు 30న హైదరాబాద్ వేదికగా రచయితలను ఎంపిక చేయనుంది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని తెలుగు రచయితలను ప్రోత్సహించడమే లక్ష్యంగా జీ తెలుగు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జీ తెలుగులో రాబోయే సీరియల్స్కు కథలను రాసే రచయితలతోపాటు సినిమా కథకులను సైతం ఎంపిక చేయనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు రాత పరీక్షలో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులు రైటర్స్ రూమ్ లో చేరే అవకాశం లభిస్తుంది. ఈ జాబితాలో ఎంపికైన రచయితలకు పరిశ్రమ నిపుణులు రచనాశైలిలో మెలకువలు నేర్పిస్తారు. జీ నుంచి రాబోయే ప్రాజెక్టులలో ఈ రచయితలు భాగమయ్యే అవకాశం ఉంటుంది. ఇప్పటికే జీ రైటర్స్ రూమ్ ఆధ్వర్యంలో నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో జరిగిన సెలక్షన్స్లో వందలాదిమంది ఔత్సాహిక రచయితలు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రాంతం నలుమూలల నుండి ఆకాంక్షిత స్క్రీన్ రైటర్ల అసాధారణ ప్రతిభను మరియు సృజనాత్మకతను ప్రదర్శించాయి. రచనపై ఇష్టం ఉన్న చాలామంది ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంతో పాటు పరిశ్రమ నిపుణులతో సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఔత్సాహికులను ప్రోత్సహించి భారతదేశానికి తర్వాతి తరం రచయితలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

ఈ కార్యక్రమం గురించి జీ ఎంటర్టైన్మెంట్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్, జీ తెలుగు, తమిళం, కేరళం %డ్గజుజు%5 చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడురు మాట్లాడుతూ.. 'జీ రైటర్స్ రూమ్ ఔత్సాహిక రచయితలు వారిలోని సృజనాత్మకతను వెలికితీసే ఒక అద్భుతమైన అవకాశం. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన రచయితలు మా సంస్థలోని విభిన్న వేదికలపై రూపొందే సీరియల్స్, సినిమాలు, వెబ్ సిరీస్ లకు కథలను అందిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న రచయితలు తమలోని ప్రతిభకు సానపెట్టి సరికొత్త కథలతో భవిష్యత్తుకు బాటలు వేసుకునే చక్కని అవకాశం. హైదరాబాద్లో ఈ శనివారం జరగనున్న సెలక్షన్స్లు తెలుగు రచయితలు సద్వినియోగపరుచుకోవాలి' అన్నారు.





## ఉదయం ఖాళీ కడుపుతో యాలకులను తింటే.. ఈ 7 సమస్యలు దూరం

నేటి బిజీ జీవితంలో మనం ఆరోగ్యం పట్ల చిన్న విషయాలను కూడా నిర్లక్ష్యం చేస్తాం. ఉదయం ఒక ఆరోగ్యకరమైన అలవాటుతో రోజును ప్రారంభిస్తే, అది మొత్తం రోజుకు శక్తిని ఇస్తుంది. మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాలకులు అలాంటి ఒక అద్భుతమైన వస్తువు. యాలకులు మిఠాయిలు, టీ లాంటి వాటిలో వాడతాం. కానీ, ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు యాలకులు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

యాలకుల ప్రయోజనాలు:

స్త్రీల ఆరోగ్యం: లికోరియా వంటి సమస్యల నుండి ఉపశమనం పొందడంలో యాలకులు సహాయపడతాయి. అవి శరీరానికి శక్తినిస్తాయి.

జీర్ణశక్తి: ఉదయం యాలకులు తినడం జీర్ణ వ్యవస్థను చురుకుగా ఉంచుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం లాంటి సమస్యలను తగ్గిస్తుంది.

రక్తపోటు నియంత్రణ: యాలకులు పొటాషియం, ఇతర ఖనిజాలను కలిగి ఉంటాయి. ఇవి అధిక రక్తపోటును నియంత్రించడానికి సహాయం చేస్తాయి. బీపీ సమస్య ఉన్నవారికి ఇది ఒక మంచి పరిష్కారం.

మానసిక ఆరోగ్యం: ఒత్తిడి, అలసట, చిరాకు ఉన్నవారికి యాలకులు మంచి ఉపశమనం ఇస్తాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మెదడును ప్రశాంతంగా ఉంచడానికి సహాయం చేస్తాయి.

గొంతు సమస్యలు: ఉదయం ఖాళీ కడుపుతో యాలకులు నమలడం వల్ల గొంతు నొప్పి, దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

సహజ మౌత్ ఫ్రెషనర్: యాలకులు నమలడం వల్ల లాలాజలం ఉత్పత్తి అవుతుంది. ఇది నోటిని శుభ్రం చేసి దుర్వాసనను తొలగిస్తుంది.

పళ్ళ ఆరోగ్యం: ఉదయం యాలకులు నమలడం పళ్ళ మీద ఒక స్క్రబ్ లా పనిచేసి పసుపు రంగును తగ్గిస్తుంది. పళ్ళను సహజంగా శుభ్రం చేస్తుంది.

గమనిక: ఈ కథనంలో పేర్కొన్న సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. ఇది వైద్య సలహాకు ప్రత్యామ్నాయం కాదు. మీ ఆరోగ్య సమస్యలకు అర్హత కలిగిన వైద్యులను సంప్రదించండి.



## పిస్తా పప్పును రోజూ తింటే ఏమవుతుందో తెలుసా..? తెలిస్తే అవాక్కే..

కొన్ని ఆహారాలు పర్యావరణానికి అనుగుణంగా మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి వాటిలో పిస్తా ఒకటి. ఇది మన శరీరానికి కావాల్సిన పోషకాలను అందించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పిస్తాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

పోషకాలు %-% వాటి ప్రయోజనాలు

పిస్తాలో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇందులోని రాగి రోగనిరోధక శక్తికి అవసరమైన యాంటీబాడీల ఉత్పత్తికి సహాయపడుతుంది. విటమిన్ %దీ%6 రోగనిరోధక పనితీరును మెరుగుపరచి, శరీరం యాంటీబాడీలను ఉత్పత్తి చేయడంలో తోడ్పడుతుంది. సెలీనియం.. ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్గా పనిచేసి, కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. జింక్.. వైరల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

పిస్తాపప్పులు %-% రోగనిరోధక పనితీరు

పిస్తాపప్పులు కేవలం రుచికరమైనవే కాకుండా, వాటిలో ఉండే ప్రత్యేక లక్షణాల వల్ల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. పిస్తాలు ఆకలిని నియంత్రించి, ఆరోగ్యకరమైన ఆహారంగా నిలుస్తాయి. ఇవి శరీరానికి అదనపు పోషకాలను అందిస్తాయి. పిస్తాలో ఉండే పోషకాలు కంటి శుక్లాలు, మచ్చల క్షీణత వంటి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. ఇవి కళ్ళపై ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి, మంచి దృష్టికి దోహదం చేస్తాయి. ఇందులోని పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు రోగనిరోధక కణాల కార్యకలాపాలను పెంచి, శరీరంలో వాపును తగ్గిస్తాయి. పిస్తాలో ఉండే ఫైబర్ పేగులోని మంచి బ్యాక్టీరియా వృద్ధికి సహాయపడుతుంది. ఇది శ్లేష్మ పొర రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

మీ ఆహారంలో పిస్తాను ఎలా చేర్చుకోవాలి?

పిస్తాపప్పులను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా సులభం. ఇవి వివిధ రకాల వంటకాల రుచిని, పోషక విలువలను పెంచుతాయి.

స్నాక్: రోజూ కొద్దిగా పిస్తాపప్పులను నేరుగా స్నాక్గా తినవచ్చు.సలాడ్లు: సలాడ్లపై కొన్ని పిస్తా ముక్కలను చల్లుకోవడం వల్ల రుచి, పోషణ రెండూ పెరుగుతాయి.

డెజర్ట్లు: ఐస్ క్రీమ్, కేక్స్, పుడ్డింగ్ వంటి డెజర్ట్లలో కూడా పిస్తాలను ఉపయోగించవచ్చు.

వంటకాలు: కొన్ని రకాల గ్రేవీలు, వంటకాల్లో పిస్తా పేస్ట్ను ఉపయోగించడం ద్వారా కొత్త రుచిని పొందవచ్చు.

పిస్తాపప్పులను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలికి కూడా ఇది ఎంతో సహాయపడుతుంది.

## భారత్-పాక్ మ్యాచ్ టికెట్ల రేటు చూసి ఫ్యాన్స్ ఫ్యూజులు అవుట్.

ఆసియా కప్ 2025లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ను బహిష్కరించాలని కొందరు భారత అభిమానులు కోరుకుంటున్నారు. అయినా కూడా మరో వైపు టికెట్ల కోసం డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. సెప్టెంబర్ 14న దుబాయ్లో భారత్, పాకిస్తాన్ మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. అంతకంటే ముందుగానే ఈ హై-ప్రొఫైల్ మ్యాచ్ టికెట్లు బ్లాక్ మార్కెట్లో అమ్ముడవుతున్నాయి. ఇన్సైడ్ స్పోర్ట్ నివేదిక ప్రకారం.. ఈ మ్యాచ్ టికెట్లు ఏకంగా రూ.15.75 లక్షల వరకు అమ్ముడవుతున్నాయి. అయితే, నిర్వాహకుల ప్రకారం.. అధికారిక టికెట్ల అమ్మకాలు త్వరలోనే సాధారణ ధరలకు ప్రారంభమవుతాయి.

బ్లాక్ మార్కెట్లో భారత్-పాక్ టికెట్లు

గల్ఫ్ న్యూస్ తెలిపిన వివరాల ప్రకారం.. టికెట్ల అమ్మకాలు మరో రెండు రోజుల్లో ప్రారంభమవుతాయని ఒక అధికారి చెప్పారు. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు (%జుజదీ%) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుభాన్ అహ్మద్ కూడా అభిమానులను అనధికారిక వెబ్సైట్ల నుంచి టికెట్లు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్, %జుజదీ% టికెట్ల అమ్మకాలు ప్రారంభమైన తర్వాత అధికారిక ఛానెల్ల నుంచి మాత్రమే టికెట్లు కొనుగోలు చేయాలని సూచించాయని ఆయన అన్నారు.

ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఇంకా అధికారికంగా టికెట్లు విడుదల చేయనప్పటికీ, కొన్ని థర్డ్-పార్టీ సైట్లు వాటిని ఇప్పటికే అమ్మకానికి పెట్టాయి. ఈ సైట్లలో టికెట్ల ధరలు రూ.26,256 (%ూజుఱ% 1,100) నుంచి రూ.15.75 లక్షల (%ూజుఱ% 66,000) వరకు ఉన్నాయి. అభిమానులు ఈ మోసపూరిత సైట్లకు బలికావద్దని సూచించారు.




భారత్-పాక్ మధ్య మూడు మ్యాచ్లు సాధ్యమే

సెప్టెంబర్ 21న జరిగే సూపర్-4 మ్యాచ్ల కోసం కూడా టికెట్లు ఇప్పటికే అమ్ముడవుతున్నాయి. ఒకవేళ భారత్, పాకిస్తాన్ రెండు జట్లు ఫైనల్కు చేరుకుంటే, సెప్టెంబర్ 28న ఫైనల్లో మూడోసారి తలపడే అవకాశం ఉంది. అనధికారిక ప్లాట్ఫారమ్లలో భారత్ వర్సెస్ యూఏఈ, భారత్ వర్సెస్ ఒమన్ మ్యాచ్ల టికెట్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

పాకిస్తాన్ హాకీలో ఆసియా కప్ కోసం భారత్కు రానని నిరాకరించినప్పటికీ, భారత ప్రభుత్వం క్రికెట్ జట్టుకు అనుమతి ఇచ్చింది. దీనివల్ల ఏసియా కప్ 2025, మహిళల ప్రపంచ కప్ 2025, టీ20 ప్రపంచ కప్ 2026 వంటి మల్టీనేషనల్ టోర్నమెంట్లలో పాకిస్తాన్తో మ్యాచ్లు న్యూట్రల్ వేదికలలో జరుగుతాయి.

ఆసియా కప్ తర్వాత, భారత మహిళల జట్టు అక్టోబర్ 5న కొలంబోలో మహిళల ప్రపంచ కప్లో పాకిస్తాన్తో తలపడుతుంది. అలాగే, భారత పురుషుల జట్టు టీ20 ప్రపంచ కప్లో పాకిస్తాన్తో ఒక న్యూట్రల్ వేదికపై ఆడుతుంది. భవిష్యత్తులో భారత్ %జ౦% పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్లు అన్నీ న్యూట్రల్ ప్రదేశాలలోనే జరుగుతాయని బీసీసీఐ, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అంగీకరించాయి.

## 6 బంతుల్లో 6 వికెట్లు.. బ్యాట్స్మెన్లకు షాక్.. స్టేడియం మొత్తం షేక్

క్రికెట్లో ఎప్పుడైనా, ఏదైనా జరగవచ్చు. ఓడిపోతున్న మ్యాచ్ను కూడా కొన్నిసార్లు ఒక జట్టు గెలుచుకుంటుంది. ఒకే ఓవర్లో ఆరు బంతులకు ఆరు సిక్సర్లు కొట్టడం కూడా చూశాం. అయితే, ఒకే ఓవర్లో ఆరు బంతులకు ఆరు వికెట్లు తీసిన బౌలర్ ఎవరో తెలుసా ? అసలు ఇలా జరుగుతుందా అన్న సందేహం వ్యక్తం అవుతుంది కదా.. కానీ, ఇది నిజంగా జరిగింది. ఒక భారతీయ సంతతికి చెందిన బౌలర్ ఈ అరుదైన ఘనత సాధించాడు. ఆ బౌలర్ పేరు హర్షిత్ సేథ్, అతను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తరపున ఆడుతాడు.భారతీయ మూలాలున్న ఈ అద్భుతమైన బౌలర్ హర్షిత్ సేథ్ యూఏఈలోని అజ్మాన్లో జరిగిన కార్వాన్ అండర్-19 గ్లోబల్ టీ20 లీగ్?లో 6 బంతుల్లో వరుసగా 6 వికెట్లు తీసి వరల్డ్ రికార్డు క్రియేట్ చేశాడు. ఈ సంఘటన 2021లో జరిగింది. ఈ లీగ్లో యూఏఈకి చెందిన డీసీసీ స్టార్లెట్స్, పాకిస్తాన్కు చెందిన హైదరాబాద్ హాక్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన డీసీసీ స్టార్లెట్స్ జట్టు 6 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసింది.హైదరాబాద్ హాక్స్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, 12 పరుగుల వద్ద ఒక్క వికెట్ కూడా పడలేదు. కానీ, స్పిన్ బౌలర్ హర్షిత్ సేథ్ బౌలింగ్కు రాగానే, అతను మొత్తం మ్యాచ్నే మార్చివేశాడు. ఆ మ్యాచ్లో హర్షిత్ మొత్తం 8 వికెట్లు తీశాడు.

హర్షిత్ తన మొదటి ఓవర్లో చివరి నాలుగు బంతులకు నాలుగు వికెట్లు తీశాడు. ఆ తర్వాత, తన రెండో ఓవర్లో మొదటి రెండు బంతులకు రెండు వికెట్లు తీశాడు. ఈ విధంగా, హర్షిత్ సేథ్ 6 బంతుల్లో వరుసగా 6 వికెట్లు తీసి డబుల్ హ్యాట్రిక్ సాధించాడు. హర్షిత్ ఈ అద్భుతమైన ఫీట్కు సంబంధించిన వీడియోను తన ఇన్స్టాగ్రామ్ అకౌంట్లో కూడా షేర్ చేశాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..